ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర - తాళ్ళపూడి : తాళ్లపూడి మండలంలో 13 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తాళ్ళపూడి మండల ఏ.ఓ రుచిత తెలిపారు. గత నెల లోనే వీటిని ప్రారంభించామని, రైతులు తమ వరి పంటను కోత కోసిన అనంతరం ఆర్బికేల యందు తెలియజేసిన యెడల అక్కడ సిబ్బంది ధాన్యం సాంపిల్స్ తీసుకుని నాణ్యతా ప్రమాణ పరీక్షలు చేసి రైతులకు గోనె సంచెలు అందిస్తారని తెలిపారు. జిపిఎస్ ఏర్పాటు చేసిన వాహనాలద్వారా ఆన్ లైన్లో జెనరేట్ అయిన మిల్లులకు ధాన్యం పంపుతారని తెలిపారు. కావున రైతులు ధాన్యం కొనుగోలుకు సంబంధిచి ఏ విధమైన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె పేర్కొన్నారు. రైతులకు ఆర్బికే సిబ్బంది మరియు మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని అన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఫిర్యాదులు, సలహాలు ఉన్నట్లయితే తహశీల్దార్ వారి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్లు 9502998197 /8096653980 నందు ఫోన్ లకు వాట్సాప్ ద్వారా తెలియజేయవచ్చు అన్నారు.

5న మోకాళ్ల నొప్పులకు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడలోని దేవాలయం వీధిలో ఉన్న సిద్ధార్థ హాస్పిటల్లో రెండు వేలకు పైగా మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించి నందుకు గాను ఈనెల 5వ తేదీన ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ముత్తా ఆదిత్య కృష్ణ తెలిపారు. శుక్రవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆదిత్య కృష్ణ మాట్లాడుతూ మోకాళ్ళ మార్పిడి స్పెషల్ ప్యాకేజ్ నిర్వహిస్తున్నామని లక్ష 75 వేల ఖర్చు అయ్యే మార్పిడిని లక్ష ఇరవై ఐదు వేల రూపాయలకే అందిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశం ఆరోగ్యశ్రీ లేదా తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికేనని, ఇది ఈ నెలాఖరు వరకు మాత్రమే అవకాశం ఇస్తున్నట్లు ఆదిత్య కృష్ణ చెప్పారు. వివరాల కోసం తమ ఆసుపత్రి నందు సంప్రదించాలని అలాగే ఆసుపత్రి ఆవరణలో ఆదివారం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఆదిత్య కృష్ణ తెలిపారు.

ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - గండేపల్లి : స్థానిక ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, రోటరీ బ్లడ్ బ్యాంక్, కాకినాడ వారి సంయుక్త నిర్వహణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. కామరాజు, బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్, రోటరీ బ్లడ్ బ్యాంక్, కాకినాడ వారి పర్యవేక్షణలో కొనసాగింది. ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ పి. కృష్ణారావు మాట్లాడుతూ తమ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరానికి రోటరీ బ్లడ్ బ్యాంక్, కాకినాడ వారు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో చేపట్టే వివిధ సామాజిక కార్యక్రమాలకు తమ వంతు సహాయం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య బృందం 150 మందికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించిన అనంతరం 116 మంది విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది నుండి రక్తం సేకరించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సత్యనారాయణ పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసరు, పి.రాజశేఖర ఫణీంద్ర, ఈవెంట్ కో-ఆర్డినేటర్స్, ఎస్. నానిబాబు మరియు ఎల్ ప్రవీణ్ కుమార్ డిపార్ట్మెంట్ ఎన్ఎస్ఎస్ ఇన్చార్జిలు, విద్యార్థుల తరుపున కో-ఆర్డినేటర్స్ కుమారి వై.రజిత సత్య శ్యామల, కుమారి జె. మహాలక్ష్మి, పి. శ్రీచరణ్, కుమారి వి.మల్లిక, కుమారి ఇ. రుక్మిణి, కె. దినేష్ నారాయణ, డి. భాను దుర్గేష్, కె.చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో పోలీసుల సేవలు నిరుపమానం

విశాలాంధ్ర - కాకినాడ : సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వహించే పోలీసుల సేవలు నిరుపమానమైనవని కాకినాడ జిల్లా అడిషనల్ ఎస్పి పి. శ్రీనివాస్, రోటరీ క్లబ్ ఆఫ్ కాకినాడ అధ్యక్షులు గోపు కాశీవిశ్వనాథ్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని, ఐదు పోలీసు కుటుంబాలకు రోటరీ క్లబ్ ఆఫ్ కాకినాడ ఆర్థిక సహాయాన్ని అందచేసింది. లబ్ధిదారులను గుర్తించడంలో పోలీసు అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యమూర్తి సహకారాన్ని అందించారు. కాకినాడ ఎస్ఎంఎస్ రోటరీ హాలులో జరిగిన క్లబ్ అధ్యక్షులు గోపు కాశీ విశ్వనాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అడిషనల్ ఎస్పి శ్రీనివాస్ చేతుల మీదుగా అయిదు పోలీసు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా అడిషనల్ ఎస్పి పి. శ్రీనివాస్, రోటరీ క్లబ్ ఆఫ్ కాకినాడ అధ్యక్షులు గోపు కాశీవిశ్వనాథ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అరిగెల వేంకటేశ్వరరావు బాబీ, రోటరీ పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ ఎల్ సత్యనారాయణ్ టిక్కూ, డాక్టర్ వై. కళ్యాణ్ చక్రవర్తి, సీతాపతిరావు, రావు రవికిరణ్, పోలిశెట్టి ఈశ్వరరావు, శ్రీనివాసరాజా, నామన రమేష్, టివి రమణారావు, ముమ్మిడి సత్యనారాయణ, చెక్కా శ్రీనివాస్, బాబీ, చోడవరపు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు ప్రత్యేక ఓటర్ల నమోదు

విశాలాంధ్ర - అయినవిల్లి : ఆంధ్రప్రదేశ్ ఎలక్షన్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు మండలంలోని అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద నేడు, రేపు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం జరుగుతుందని తహశీల్దార్ నాగ లక్ష్మమ్మ తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 వరకూ బూత్ లెవెల్ ఆఫీసర్లు అందుబాటులో ఉంటారని, డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో ఏ విధమైన అభ్యంతరాలు కాని, తొలగింపులు కాని, ఓటర్ నమోదులు కాని ఉన్నట్లయితే వాటికి సంబంధించిన ఫారాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

సూర్యచంద్ర దీక్షకు రైతుల మద్దతు

విశాలాంధ్ర - జగ్గంపేట : జగ్గంపేట మండలం రాజపూడిలో ఆమరణ నిరహార దీక్ష చేస్తున్న పాఠంశెట్టి సూర్య చంద్రకు రైతులు, జనసైనికులు మద్దతు ప్రకటించారు. సూర్యచంద్ర చేస్తున్న దీక్ష 5వ రోజుకు చేరుకుంది. ఈ దీక్ష శిబిరం వద్దకు మండలంలోని మన్యంవారిపాలెం, మల్లిశాల రైతులు, గోకవరం మండలంలోని రైతులు చేరుకుని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నీరు ఇస్తారని పంటలు సాగు చేశామని, నీరు ఇవ్వమని చెబితే పంటలు సాగు చేసేవారం కాదన్నారు. వెంటనే సాగునీరు ఐనా ఇవ్వాలి లేకుంటే నష్టపరిహారమైనా ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. సూర్యచంద్ర దీక్షకు సంఘీభావం తెలుపుతున్నామని, ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు.

ఇరిగేషన్ మంత్రికి సూర్యచంద్ర లేఖ

విశాలాంధ్ర - జగ్గంపేట : రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబుకు జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి పాఠంశెట్టి సూర్యచంద్ర బహిరంగ లేఖ వ్రాశారు. ఆయనకు వ్రాసిన లేఖను శుక్రవారం పత్రికలకు విడుదల చేశారు. గండేపల్లి మండలం తాళ్లూరు వద్ద ఉన్న పుష్కర ఎత్తిపోతల పథకం పంపుల మోటార్స్ పనిచేయక వేల ఎకరాలు పంటలు ఎండిపోయాయి. వాటిని పరిశీలించి నష్టపరిహారం ప్రకటించాలని లేఖలో కోరారు.

కొవ్వూరు మున్సిపాలిటీలో చెత్త రగడ

రెండు వర్గాలుగా చీలిపోయిన కౌన్సిలర్లు

విశాలాంధ్ర - కొవ్వూరు : చెత్త ..చెత్త కాదు... సేకరిద్దాం ..రీసైక్లింగ్ చేద్దాం... అని ప్రచారం జరుగుతుంటే కొవ్వూరులో అసలు చెత్తకు స్థానమే లేదా అనే ప్రశ్న రెండు వర్గాలుగా కౌన్సిలర్లను చీల్చింది. కొవ్వూరు మున్సిపాలిటీలో నిత్యం చెత్త సేకరణలో నాలుగు ట్రాక్టర్లు, రెండు కాంపెక్టర్లు, 90 మంది పైగా సిబ్బంది, ఏడుగురు మేస్త్రిలు, పదిమంది శానిటేషన్ సెక్రటరీలు, ఒక శానిటరీ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో ఉంటారు. నిత్యం 11 టన్నుల నుండి 16 టన్నుల వరకు పట్టణంలో చెత్త లభిస్తుంది. ఈ చెత్త ఎక్కడ వేయాలి అనే ప్రశ్న ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఈ సమస్య కౌన్సిలర్ల మధ్య వివాదం తీసుకొచ్చి రెండు వర్గాలుగా చీలిపోయే పరిస్థితి నెలకొంది. గత కొంతకాలం నుండి కొవ్వూరు నుంచి చెత్తను పంగిడి గ్రామానికి తరలించేవారు. ఇప్పుడు అక్కడ ప్రజలు చెత్తను అక్కడికి తీసుకురావడంపై అభ్యంతరం వ్యక్తం చేయడంతో అసలు సమస్య మొదటికి వచ్చింది. ఒకప్పుడు కొవ్వూరు కాటన్ జంక్షన్ వద్ద ఉన్న స్థలంలో చెత్తను డంప్ చేసేవారు. తర్వాత అక్కడ అభ్యంతరాలు రావడంతో పంగిడికి మార్చారు. కాటన్ జంక్షన్ వద్ద ఉన్న చెత్తను కొంతకాలం రీసైకిలింగ్ కూడా చేశారు. తర్వాత అది కూడా నిలిచిపోయింది. ఇప్పుడు మళ్లీ ఇక్కడ వేసే పరిస్థితి లేదు. అందువలన చెత్త సమస్య దిక్కుతోచని పరిస్థితిగా మారింది. ఇంతటి పట్టణం ఎప్పటినుంచో నగర పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారినా.. చెత్త వేయడానికి ఒక డంపింగ్ యార్డ్ ఏర్పడకపోవడం విడ్డూరం. ప్రస్తుతం భూమి విలువలు పెరిగిపోవటంతో ప్రభుత్వం ఇచ్చే రేటుకు ఎవరూ భూమిని ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ప్రస్తుతం ఇటువంటి సమస్యను అందరూ కలిసి చెత్తపై సమరం పేరిట ఒక డంపింగ్ యార్డ్ స్థలాన్ని సేకరించి సమస్యను పరిష్కరించుకుని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తారా లేదా ఈ సమస్యను మరింత రాజకీయం చేసి వర్గాలుగా విడిపోయి రాజకీయ సమరం చేస్తారా వేచి చూడాలి.

మాదక ద్రవ్యాలపై అవగాహన

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో ఆదర్శ్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పిఠాపురం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో వారి ఆధ్వర్యంలో, ఏఎస్పీ డాక్టర్ పి. ప్రేమ్ కాజల్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంజనీరింగ్ విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం గురించి కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగంతో విలువైన ప్రాణాలను పోగొట్టు కోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు గ్రామాల్లో తోటి వారికి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం ఎక్సైజ్ సిఐ నాగవల్లి, ఎస్ఐ ఎస్ఎన్ఎస్ సుబ్రహ్మణ్యం, కళాశాల ప్రిన్సిపాల్ వైవిఎస్ రాజశేఖర్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

తుప్పల్లో పసికందు

విశాలాంధ్ర - అమలాపురం/ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం మండలం ఎస్ కొత్తపల్లి నల్లవారిపేట శివారులో శుక్రవారం ఉదయం తుప్పలలో ఏడుస్తున్న ఒక చంటి బిడ్డను గ్రామస్తులు కనుగొన్నారు. ఆ పసిబిడ్డ ఆడపిల్ల. ఆ బిడ్డ జన్మించి బహుశా ఒక రోజు కావచ్చు. స్థానికులు ఈ విషయాన్ని వెంటనే స్థానిక ఏఎన్ఎంకి, పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటేశ్వరరావుకు సమాచారం ఇచ్చారు. చంటి బిడ్డను స్థానికుల సహకారంతో ఏఎన్ఎం దగ్గరలో ఉన్న ఎస్ యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళారు. ఈ విషయమై ఉప్పలగుప్తం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి అమలాపురం రూరల్ సిఐ పి వీరబాబు నేతృత్వంలో ఉప్పలగుప్తం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు తెలిసిన వారు ఉప్పలగుప్తం పోలీస్ స్టేషన్ ఎస్ఐ సెల్ నెంబర్ 9440904852కు గాని లేదా అమలాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సెల్ నెంబర్ 9440796525గాని తెలియపరచవలసిందిగా అమలాపురం డిఎస్పి ఎం. అంబికా ప్రసాద్ 9440796504 కోరారు.

పేదల సొంతింటి కల సాకారం

విశాలాంధ్ర - ఆలమూరు : నవరత్నాల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకిచ్చిన వాగ్దానం మేరకు పేదల సొంత ఇంటి కలను నెరవేరుస్తున్నారని కొత్తపేట శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలోని జొన్నాడ, ఆలమూరు, గుమ్మిలేరు గ్రామాల్లోని మండలంలోని పలు గ్రామాలకు చెందిన 1861మంది లబ్ధిదారులకు శుక్రవారం స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి తెలుగింటి సాంప్రదాయ పద్ధతిలో ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్ల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలను దగ్గరనుంచి చూసి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలను అందిస్తానని ఆనాడు వాగ్దానం చేశారన్నారు. నేడు ప్రభుత్వ భూమితో పాటు ప్రైవేటు భూములు కూడా కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలను అందించి పేదవాని సొంత ఇంటి కలను నిజం చేశారని మరొకసారి వైసీపీ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం. ముక్కంటి, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పిటిసి తోరాటి సీతామహాలక్ష్మి రాంబాబు, వైసీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు, ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, సర్పంచులు కట్టా శ్రీనివాస్, ఎన్ లావణ్య కుమార్ రాజా, గుణ్ణం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల నిరాహార దీక్ష

విశాలాంధ్ర - అంబాజీపేట : మాచవరం గ్రామపంచాయతీలో చెత్త సమస్యపై శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. గ్రామ పారిశుద్ధ్య సమస్య పై గత ఆరు నెలలుగా పట్టించుకోని పంచాయతీ పాలకవర్గం, అధికారులు పై నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు డిపిఓ కృష్ణకుమారితో ఫోన్లో మాట్లాడారు. డిపివో సూచనల మేరకు డీఎల్ పిఓ బొజ్జిరాజు, ఈవో పిఆర్ & ఆర్డి మమత నిరసన శిబిరం వద్దకు చేరుకున్నారు. డిఎల్పి ఓ సమక్షంలో చెత్తను మాచవరంలో ఉన్న సంపద కేంద్రానికి తరలించగా స్థానికులు అడ్డుకోవడంతో సమస్య మొదటికి వచ్చింది. హడ్కో కాలనీలో సగం, మాచవరంలో సగం చెత్తను వేయాలని వారు డిమాండ్ చేశారు. నిరాహార దీక్షను సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి సందర్శించి మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు యార్లగడ్డ రవీంద్ర, ఏపీసిసి ఉపాధ్యక్షులు ముషిని రామకృష్ణ, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శిలు మాచవరపు శివన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర -పెరవలి : మండలంలోని కానూరు గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా 2కోట్ల 6లక్షల80 వేల రూపాయల వ్యయంతో నిర్మించు ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ ట్యాంకు పైపులైన్లు, త్రాగునీటి కుళాయిల ఏర్పాటుకు నిడదవోలు నియోజకవర్గ ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగానే ఆగ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూర్ణ మధు, ఎంపిపి కార్చర్ల సీతా రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దోపిడీలు చేసేది జగన్ - కేసులు చంద్రబాబుపైన

టీడీపీ నేతలకు పోలీసులు నోటీసుల అందజేత

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్రంలో ఉన్న మద్యం, ఇసుక ఇతర ప్రకృతి వనరులను సీఎం వైయస్ జగన్ యథేచ్ఛగా దోపిడీ చేస్తుండగా మాజీ సీఎం చంద్రబాబు మాత్రం తప్పుడు కేసులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో ఉందని మాజీ హెూంమంత్రి, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. సీఎం జగన్ ప్రభుత్వం టీడీపీ నేతలను వేధింపులు చేయడమే లక్ష్యంగా పెట్టుకొని వారిని పలు రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు రాజప్ప చెప్పారు. 2021వ సంవత్సరం అక్టోబర్ 6వ తేదీన కాకినాడ సీ పోర్టులోకి అక్రమంగా ప్రవేశించి అక్కడ జరుగుతున్న ఎగుమతి దిగుమతులకు ఆటంకం కల్పించారనే ఫిర్యాదుపై టీడీపీ నేతలు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నవీన్ కుమార్, వనమాడి వెంకటేశ్వరరావు, ఎస్విఎస్ఎన్ వర్మ, కొమ్మారెడ్డి పట్టాభిరాం, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యనమల కృష్ణుడు, మోకా ఆనంద సాగర్, తుమ్మల రమేష్లపై పోర్ట్ పోలీసులు కేసులు నమోదు చేశారు. శుక్రవారం కాకినాడ పోర్టు పోలీస్ స్టేషన్లో పోలీసులతో 41ఎ నోటీసులు అందుకునే నిమిత్తం రాజప్పతో పాటు మాజీ ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, జ్యోతుల నవీన్ కుమార్లతో పాటు టీడీపీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 41ఎ నోటీసులు అందుకున్న అనంతరం పోర్టు పోలీస్ స్టేషన్ బయట విలేకరులతో నిమ్మకాయల చినరాజప్ప, వనమాడి వెంకటేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పోర్టు పోలీస్ స్టేషన్ సిఐ విఎల్వికే సుమంత్, వన్ టౌన్ సిఐ వి సురేష్ బాబు, పోర్ట్ ఎస్సైలు షేక్ జబ్బీర్, జీ రాజేశ్వరరావు టీడీపీ నాయకులు మల్లిపూడి వీరు, ఎండి తాజుద్దీన్, తుమ్మల సునీత, ఒమ్మి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆటో వర్కర్స్ యూనియన్ విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర - అమలాపురం : ఆంధ్ర ఆటోవాలా ఆటో వర్కర్స్ యూనియన్ అమలాపురం 9 సెంటర్ల కమిటీ సభ్యుల విస్తృతస్థాయి సమావేశం ఈదరపల్లి కాలువ పక్కన ఆటో యూనియన్ కార్యాలయంలో జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు వాసంశెట్టి సత్తిరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కేఎస్ బాబు హాజరయ్యారు. ముఖ్యంగా జిల్లా యూనియన్ సమావేశంలో మండల, డివిజన్ స్థాయిలో, ఆటో యూనియన్ నూతన కమిటీల నియామకం ఉండాలని తీర్మానించారు. ఆ ప్రకారంగా శుక్రవారం డివిజన్ స్థాయి కమిటీ సభ్యులకు సమావేశం ఏర్పాటు చేశారు. కేఎస్ బాబు మాట్లాడుతూ ముఖ్యంగా ఆటోరంగం పెట్టుబడితో ముడిపడి ఉన్నందున కార్మికులు చాలా కష్టాలు పడుతున్నారని వారిని యూనియన్లో తలదాచుకునే విధానాన్ని నూతన సభ్యత్వ విధానాన్ని సభ్యుడు అన్ని కరెక్ట్గా ఉండి సంఘం ఆచరిస్తే రూ.5000 ప్రవేశ రుసుము చెల్లించే విధానం రూ.5000లు సమస్య వచ్చేటప్పుడు సభ్యుడికి ఖర్చు పెట్టే విధానం చెప్పడం జరిగింది. ఆ విధానం డివిజన్ కమిటీ సభ్యులందరూ ఏకాభిప్రాయం తెలుపుతూ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆటో యూనియన్ సెక్రటరీ వి. వెంకటేష్, ట్రెజరర్, వి. శ్రీనివాసరావు, ఎం. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కార్తీకమాస ఏర్పాట్లపై సమన్వయ కమిటీ సమావేశం

విశాలాంధ్ర - అన్నవరం : నవంబర్ 14 నుంచి డిసెంబర్ 12వ తేదీ వరకు అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీకమాస సందర్భంగా చేయబోవు ఏర్పాట్లు విషయమై రెవెన్యూ, ఇరిగేషన్, ఫిషరీస్, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఎపిఎస్ ఆర్టీసీ, పోలీస్ శాఖ, అన్నవరం గ్రామపంచా యతీ, దేవస్థానం ఆధీన పరిధిలో కొనసాగే అన్ని విభాగాల అధికారు లతో సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం చైర్మన్ ఐవి రోహిత్ అధ్యక్షతన స్వామి వారి నిత్య కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా అధికారులు కార్తీక మాసం సందర్భంగా చేయబోవు ధార్మిక కార్యక్రమాల గురించి వివరించారు. నవంబర్ 14 నుండి డిసెంబర్ 12వ తేదీ వరకు కార్తీకమాసం పర్వదిన సందర్భంగా అధిక సంఖ్యలో వసతి, స్వామివారి వ్రతం, స్వామివారి దర్శనం కొరకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం ఏ మేరకు ఏర్పాట్లు చేయాలో అనే విషయమై అధికారుల నుండి వివరాలు సేకరించి ఆ మేరకు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఆయా ప్రభుత్వ శాఖల అధికారు లతో పాటు ఈఓ, ఎసి, దేవస్థానం విభాగాలకు సంబంధించిన ఏఈవోలు, సూపరింటెండెంట్లు, ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలో గడప గడపకు న్యాయమే

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం మండలం విలసవిల్లి గ్రామ సర్పంచ్ ఊర్మిళా దేవి సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. సీఎం జగన్ అందిస్తున్న పథకాలు పేదల కుటుంబాల్లో సంతోషాలు నింపుతున్నాయని మంత్రి తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి గడప గడపకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బద్రి బాబ్జి, జెడ్పీటీసీ గెద్దం సంపదరావు, కోటుం లోవరాజు, ఓగూరి విజయకుమార్, కోలా ఏసు, బళ్ళ సతీష్, 'బీర నరశింహమూర్తి, వజ్రపు లారెన్స్, పుత్యల ఏసు, ఎంపీటీసీ కోంకి ఏడుకొండలు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సత్వర సమస్యల పరిష్కారానికి జగనన్నకు చెబుతాం

-ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- మండలంలో 370 అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర - సీతానగరం: సత్వర సమస్యల పరిష్కారం కోసం జగనన్నకు చెబుతాం కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. శుక్రవారం మండలంలో సీతానగరం గ్రామంలోని జి.వి.కే ఫంక్షన్ హాలులో మండలస్థాయి జగనన్నకు చెబుతాం జరిగింది. దీనిలో జాయింట్ కలెక్టరు ఎన్. తేజ్ భరత్, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, సహాయ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ తేజ్ భరత్ విలేకరులతో మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమంతో పాటు మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం నిర్వహిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. జిల్లాలో 18 మండలాలు, మూడు మున్సిపాలిటీల పరిధిలో ఇప్పటివరకు జెకెసి 9 చోట్ల మండల స్థాయి కార్యక్రమాలను నిర్వహించి ప్రజా సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం,అవినీతి రహిత పాలన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు వి.స్వామినాయుడు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు యం.భాను ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లుగా నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-కొవ్వూరు : కొవ్వూరులో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు శని, ఆదివారాల్లో నియోజకవర్గంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓట్ల నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్టు నియోజక వర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్డీవో ఎస్.మల్లిబాబు తెలిపారు. జనవరి ఒకటో తేదీ నాటికి 18ఏళ్ళు నిండిన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును నమోదుచేసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బూత్ వెల్ అధికారుల ఓట్ల నమోదు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు.

ఉత్తమ సేవలకు నైపుణ్యత దోహదం

విశాలాంధ్ర - నిడదవోలు : నైపుణ్యత పెంపొందించుకోవడం ద్వారా రోగులకు మెరుగైన సేవలు అందించవచ్చునని ఎంపీపీ తిరుమళ్ళ భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని తాడిమళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులుగా సేవలందించి పీజీ చదివేందుకు వెళ్తున్న డాక్టర్ గొల్లపల్లి సుధీర్ కుమార్ ను శుక్రవారం ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు రోగులకు ఉత్తమ సేవలు అందించారని సుధీర్ కుమార్ ను అభినందించారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ తో పాటుగా బదిలీ అయిన వైద్య సిబ్బంది ఎం పి హెచ్ ఈ ఓ వెంకటేశ్వర రావు, డిపిఎమ్ఓ వీర్రాజు, హెచ్ ఎస్ కె. కనక రత్నం, స్టాఫ్ నర్స్ కె.దయామణి, ఓ ఓ సి హెచ్ చక్రవర్తి, వాహబ్,విజయ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూడిసి జోగినాదం, ఎంపిహెచ్ఈఓ రామకృష్ణ, పిహెచ్ఎన్ ఎమేలియమ్మ, హెచ్ వి రత్నం, హెచ్ ఎస్ జోసెఫ్, స్టాఫ్ నర్సు, ఎమ్మెల్ హెచ్ పి లు,ఏఎన్ఎం లు, హెల్త్ అసిస్టెంట్లు, ఫార్మసిస్ట్, ఆశా కార్యకర్తలు, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సత్యనారాయణకు సత్కారం

విశాలాంధ్ర - అనపర్తి/ బిక్కవోలు : పదవీ విరమణ ఉద్యోగికి జీవితంలో ఒక కొత్త దశ లాంటిదని పదవీ విరమణ చేస్తున్న వ్యక్తికి మిశ్రమ భావాలు కలుగుతాయని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.శుక్రవారం బలభద్రపురం హైస్కూల్లో అటెండర్గా పనిచేస్తున్న జొన్నాడ సత్యనారాయణ పదవీ విరమణ సందర్భంగా ఎమ్మెల్యే సత్తి సత్కరించి విధి నిర్వహణలో భాగంగా సేవలు అందించిన సత్యనారాయణను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు నల్లమిల్లి వెంకటరెడ్డి, సర్పంచ్ బుంగ రామారావు, ఎంపీటీసీలు సుజాత వీర్రాఘవరెడ్డి, సొసైటీ అధ్యక్షులు సబ్బెళ్ళ సత్యన్నారాయణ రెడ్డి, సత్తి శ్రీనివాసరెడ్డి, స్కూల్ చైర్మన్ మామిడాడ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై కేసు నమోదు హాస్యాస్పదం

విశాలాంధ్ర-దేవరపల్లి: ప్రజలకు ఇసుక ఉచితంగా ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇసుకలో 40 వేల కోట్లు కొట్టేసినట్లు కేసు పెట్టడం హాస్యాస్పదంగా ఉందని గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు విమర్శించారు. దేవరపల్లిలో ఆయన కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఇసుక సూర్యుడైన జగన్మోహన్ రెడ్డి ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజునే ఉచిత ఇసుక పాలసీ రద్దు చేసి 40 లక్షల మంది కార్మికుల పొట్ట కొట్టారని అన్నారు. అనేకమంది కార్మికులు రోడ్డున పడ్డారని పేర్కొన్నారు. 130 మంది కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని ముప్పిడి తెలిపారు. ఇసుక మాఫియా వలన అన్నమయ్య డ్యామ్ కు 40 మంది పైగా బలయ్యారన్నారు. ఈ సమావేశంలో దుద్దుకూరు ఉప సర్పంచ్ కే రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధిత కుటుంబానికి లయన్స్ క్లబ్ సహాయం

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం మండలం, రోళ్లపాలెం గ్రామంలో రాయుడు సత్తిపండు తాటాకు ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నికి ఆహుతైంది. లయన్స్ క్లబ్ సభ్యులు కిరాణా సరుకులు, 25 కేజీల బియ్యం బాధితులకు అందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లయన్ జివిఎస్ మల్లిబాబు మాట్లాడుతూ, నిస్సహాయులకు సహాయం చేయడానికి లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ చిక్కాల సతీష్ ఎంజె ఎఫ్ పట్నాల వెంకటరమణ, షేక్ నౌషాద్ గుమ్మళ్ళ తాతయ్య కాపు, గ్రామస్తులు మోటూరి వెంకటేశ్వరరావు, రంకిరెడ్డి తాతాజీ, తిక్కిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

విశాలాంధ్ర - పెద్దాపురం : విద్యుదాఘాతంతో మతిస్థిమితంలేని మహిళ మృతి చెందిన సంఘటన పట్టణంలో శుక్రవారం చోటుచేసుకుంది. పట్టణంలోని సినిమా సెంటర్కు వెళ్లే రోడ్డులో ఉన్న ఐస్ ఫ్యాక్టరీ వద్ద ఈసంఘటన జరిగింది. పట్టణానికి చెందిన కె. లక్ష్మీ (43) అటుగా వెళుతూ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను అకస్మాత్తుగా ముట్టుకోవడంతో ఆమె విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విషయంపై ఎస్సై సురేష్ కేసును నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమిష్టి కృషితో దోమల నివారణ

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్ : వైద్యుల సూచన సలహాలతో పాటు గ్రామస్తులు, పంచాయతీ పారిశుధ్య కార్మికుల సమిష్టి కృషితో నివాసిత ప్రాంతాల్లో దోమల నివారణ చేయవచ్చని తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవి లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర

పరిధిలోని అప్పారావుపేట, వెంకటరావుపాలెం గ్రామాల్లో జరుగుతున్న డ్రై డే డ్రై డే కార్యక్రమం జరిగింది వెక్టార్ కంట్రోల్ హైజీన్ మరియు దోమల ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన సదస్సులు నిర్వహించారు ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి వై.వి.లక్ష్మణ రావు మాట్లాడుతూ సిబ్బంది గృహసందర్శనాలలో ఇంటివద్ద నెలకొని ఉన్న అపరిశుభ్ర వాతావరణం ను దానివల్ల వచ్చే అనారోగ్య పరిస్థితులుపై ప్రజలకు అవగాహన,కలిపించారు లార్వా ను ప్రజలు గుర్తించుట లోచైతన్య వంతులు చేయాలని పిలుపు నిచ్చారు. వారానికి ఒక సారి డ్రై డే పాటించడం ద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టవచ్చునని తెలిపారు. ఆరోగ్య పరీక్షలు నిర్ధారణ పరీక్షలు డా.వై.ఆర్.గ్రామ ఆరోగ్య క్లినిక్ లో చేస్తారని వాటిని అందరూ సద్వినియోగ పర్చు కోవాలని సూచించారు ఆరోగ్యవంతమైన సమాజంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నివాసితు ప్రాంతాల్లో మురుగునీటి నిలవలు లేకుండా జాగ్రత్త వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎం.ఎల్. హెచ్.జ్యోతి, గ్రామ ఆరోగ్య కార్యదర్శులు, ఆశాలు ,ఆరోగ్య సహాయకులు బాబ్జీ, కాంతారావు,అంగన్వాడి కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు అందజేత

విశాలాంధ్ర-పోడూరు : మండలంలోని తూర్పు పాలెం, జగన్నాథపురం గ్రామాల లోని లబ్ధిదారులకు జిల్లా వైసీపీ అధ్యక్షులు ఆచంట శాసన సభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథ రాజు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇళ్ల పట్టాలు

అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అభివృద్ధి, సంక్షేమ పధకాలను ఏ రాష్ట్రం లోనూ లేని విధముగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు పాలెం గ్రామ సర్పంచ్ గుబ్బల ఉషారాణి వీరబ్రహ్మం, జగన్నాథపురం గ్రామ సర్పంచ్ గుడాల శిరీష చంటి, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, పెనుమంట్ర ఎంపీపీ కర్రీ వాసు రెడ్డి, ఎంపీటీసీలు అధికారులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వైయస్ఆర్ జలకళ ద్వారా మోటార్ల పంపిణీ

విశాలాంధ్ర- పెదవేగి: పెదవేగి ఎండీఓ కార్యాలయం వద్ద వైయస్ఆర్ జలకళ ద్వారా అర్హులైన రైతులకు దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి శుక్రవారం మోటార్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ వైయస్ఆర్ జలకళ కార్యక్రమం ద్వారా రైతులకు ఉచిత బోర్లు వేసి ప్రతి ఎకరా సాగు

భూమికి సాగునీరు అందించడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం బోర్‌వెల్ లేని, 2.5 ఎకరాల భూమి ఉన్న రైతులు ఎవరైనా అర్హులని పక్కపక్కనే 2.5 ఎకరాల భూమి భూమి ఉన్న రైతులు ఒక గ్రూప్ గా ఏర్పడి ఉచిత బోర్‌వెల్ పొందేందుకు కూడా ఈ పథకంలో అవకాశం ఉందని పేర్కొన్నారు. చిన్న , సన్నకారు రైతులకు ఎస్సి, ఎస్టి మహిళా రైతులకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. జలకళ ద్వారా లబ్ది పొందిన రైతన్నలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ మొదటిగా గెలుచుకునే స్థానం పాలకొల్లు

విశాలాంధ్ర-పాలకొల్లు: రాష్ట్రంలో వైకాపా మొట్టమొదట గెలిచే స్థానంగా పాలకొల్లు ఉంటుందని ప్రభుత్వ విప్, వైసీపీ సెంట్రల్ ఆఫీస్ ఇన్‌చార్జి లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు. పాలకొల్లులో శుక్రవారం జరిగిన పాలకొల్లు రూరల్ మండల, వైసీపి నాయకులు, కార్యకర్తల సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. టిడిపి

కంచుకోటగా పిలవబడే పాలకొల్లులో వైసిపి గెలుస్తుందంటూ అప్పి రెడ్డి వ్యాఖ్యలు చేయడంతో సర్వత్రా చర్చనీయాంశం అయ్యింది. ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు, పాలకొల్లు వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల గోపి, టీటీడీ పాలకమండలి సభ్యుడు మేకా శేషుబాబు, గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, వైసీపీ పాలకొల్లు మండలం నూతన కన్వీనర్ విప్పర్తి ప్రభాకర్ రావు, యలమంచిలి మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, దత్తాత్రేయ వర్మ, డిటిడిసి బాబు, జమ్ము బుజ్జి, గుంటూరి పెద్దిరాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్త్రీ,శిశు సంక్షేమ శాఖలో కాంట్రాక్టు పోస్టులు

విశాలాంధ్ర -భీమవరం: ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ విభాగంలో ఏడాది ప్రాతిపదికన కాంట్రాక్టు పద్ధతిలో పలు పోస్టలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ సాధికారత శాధికారి బి.సుజాతరాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లో డిస్ట్రిక్టు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (ఒక పోస్ట్), ప్రొటెక్షన్ ఆఫీసర్, ఇనిస్టిట్యూట్ (ఒక పోస్ట్), ప్రొటెక్షన్ ఆఫీసర్, నాన్ ఇనిస్టిట్యూట్ (ఒక పోస్ట్), లీగల్ కమ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (ఒక పోస్ట్), సోషల్ వర్కర్ (ఒక పోస్ట్), డేటా ఎనలిస్టు (ఒక పోస్ట్), అసిస్టెంట్ కమ్ డేటా ఎంట్రీ ఆపరేటర్ (ఒక పోస్ట్), ఔట్ రీచ్ వర్కర్సు (మహిళ) (రెండు పోస్టులు) ఉన్నాయన్నారు. స్పెషలైజుడు అడాప్షన్ ఏజన్సీ యూనిట్లో మేనేజర్/కోఆర్డినేటర్ (ఒక పోస్ట్), సోషల్ వర్కర్/ఎర్లీ ఉమెన్ (ఒక పోస్ట్), నర్సు(మహిళ) (ఒక పోస్ట్), డాక్టర్ (మహిళ) (ఒక పోస్ట్), ఆయాలు(ఆరు పోస్టలు), చౌకీదార్ (మహిళ) (ఒక పోస్ట్), ఖాళీలున్నాయని మరిన్ని వివరాలకు " వెస్టుగోదావరి.ఎపి.ఇన్. " వెబ్ సైటులో సందర్శించవచ్చని ఆమె వివరించారు. దరఖాస్తులను నవంబర్ 10వ తేదీలోపు సదరు వెబ్ సైటులో అప్ లోడ్ చేయాలని, నోటిఫికేషన్ రద్దు చేయడానికి, మార్పులు చేయడానికి జిల్లా కలెక్టర్ వారికి అధికారాలున్నాయని ఆమె తెలిపారు.

అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో కోనసీమ తిరుపతి వాడపల్లిలో వేంచేసియున్న అలివేలు మంగా పద్మావతి, ఆండాళ్ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వార్షిక బ్రహ్మోత్సవాలు రెండవ రోజు కావడంతో ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణలతో భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారు జామున సుప్రభాత సేవతో ప్రారంభమైన స్వామి సేవలు అభిషేకానంతరం స్వామి వార్ని భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ముదునూరి రమేష్ రాజు ఆధ్వర్యంలో ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు పర్యవేక్షణలో అర్చకులు వేద పండితులు ఆగమ శాస్త్ర ప్రకారం బ్రహ్మోత్సవాలను మేళతాళాలు, వేదమంత్రాలు, అశేష భక్త జనసందోహం నడుమ అత్యంత వైభవంగా ప్రారంభించారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చి దిద్దారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, పంచామృత మండపారాధన,,ప్రధాన హోమములు, గోదావరీ నదీ జల సంగ్రహణ,మహా స్నపనము, లక్ష కుంకుమార్చన, నీరాజము, మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం 5:01ని.లకు స్వస్తి వాచనము, ప్రధాన హోమములు, మహా లక్ష్మీ హోమము, దిగ్ దేవతా బలిహరణ, నీరాజనం, మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ. ఆలయ ప్రాంగణమంతా విద్యుద్దీపాలు కాంతులతో పూల దండల అలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రాత్రి స్వామి వారు "హంసహంస వాహనం" పై భక్తులకు దర్శనమిచ్చారు. చిర్ల జగ్గిరెడ్డి, ప్రభుత్వ విప్ శాసన సభ్యులు ఆధ్వర్యంలో అఖిలాండ బ్రహ్మాండనాయకుడు వాడపల్లి వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహించారు.

సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష

విశాలాంధ్ర ఏలూరు: రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు ప్రణాళికబద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు.శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో, జిల్లా ఎస్.పి లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా లా అండ్ ఆర్డర్, చెక్ పోస్టు ల ఏర్పాటు, కమ్యూనికేషన్ వ్యవస్థ తదితర అంశాలపై రాబోయే ఎన్నికలకు సంబంధించి సమగ్ర వివరాలు ముందస్తు ఏర్పాట్లపై జిల్లాల వారీగా

ఆయన సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏలూరు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, ఎస్ పి డి. మేరీ ప్రశాంతి, డిఆర్ఓ యం. వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత కార్యాచరణను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారారాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ఎన్నికల నిర్వహణకు మానవ వనరులు, ఎన్నికల సామాగ్రి, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లకు సంబంధించి మ్యాపింగ్, సి విజిల్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కమ్యూనికేషన్ ప్లాన్, తదితర అంశాలను సమగ్రంగా వివరించారు. ఎన్నికల నిర్వహణకు మూడంచెల భద్రతా ఏర్పాటుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు.జిల్లా ఎస్ పి మేరీ ప్రశాంతి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు స్టేట్ ఫోర్స్ నియామక ప్రణాళిక, స్ట్రాంగ్ రూం, రిసెప్షన్ సెంటర్ తదితర ప్రాంతాల్లో సెక్యూరిటీ ప్లాన్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా శాంతి భద్రతల పర్యవేక్షణ తదితర అంశాలను వివరించారు.

జగన్‌కు పరాభవం తప్పదు

విశాలాంధ్ర - గోకవరం: బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గోకవరం టౌన్ లో గోకవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తి కార్యక్రమంలో

రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మాజీ జడ్పిటిసి పాలూరి బోసు బాబు, కంచుమర్తి రాఘవ ముఖ్య అతిధిలుగా పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మినీ మేనిఫెస్టో లోని అంశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశక్తి చైతన్య రథయాత్ర కు ప్రజల నుండి విశేష స్పందన లభించింది అని తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి లబ్ది చేకూరుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గునిపే భరత్, కోట సత్తిబాబు, మేడిశెట్టి వీరబాబు, స్టూడియో రాజ్, అడబాల సింగరయ్య, దిండి రాజు తితరులు పాల్గొన్నారు.

కాపునాడు అధ్యక్షుడికి అభినందనలు

విశాలాంధ్ర - అయినవిల్లి : పి గన్నవరం మండల కాపునాడు అధ్యక్షుడుగా నియమితులైన తోట శ్రీనివాసరావుకు కె. జగన్నాథపురంకు చెందిన ప్రముఖ సంఘసేవకుడు, కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుమళ్ళ శ్రీనివాస్

అభినందనలు తెలిపారు. తోట శ్రీనివాసరావు కాపుల అభ్యున్నతి, సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేయాలని ఆయన కోరారు.

రాక్షసపాలన అంత మొందించడమే ధ్యేయం

విశాలాంధ్ర - అనపర్తి : రాక్షస పాలన అంత మొందించాలని ఇటు టిడిపి, అటు జనసేనతో పాటు ప్రజలు ఎదురు చూస్తున్నారని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్ఎస్ఆర్

కళ్యాణ మండపంలో టిడిపి,జనసేన నియోజకవర్గ సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు కెఎస్ జవహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడటం, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం టిడిపి, జనసేన కలిసి ఐక్యతగా ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. టిడిపి జనసేన కలిసి రాష్ట్రంలో 175 సీట్లకు 175 సీట్లు గెలవడం ఖాయమని ఇందులో ఎటువంటి సందేహం లేదని జవహర్ జోస్యం చెప్పారు. నియోజవర్గ జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపి, జనసేన శ్రేణుల మధ్య ఎటువంటి విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేసి సైకో పాలనకు స్వస్తి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు తమలంపూడి సుధా కర్ రెడ్డి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, జనసేన నేతలు రావాడ నాగు, ఎన్ రామకృష్ణ ప్రసాద్ రెడ్డి, ఇతర టిడిపి, జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన జనబాటకు బ్రహ్మరథం

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట పట్టణంలో జనసేన చేపట్టిన జన బాట కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. స్థానిక చిన్న వీధిలోని మోటూరి నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన బాట కార్యక్రమానికి పెద్దాపురం నియోజవర్గ

జనసేన పార్టీ ఇన్‌చార్జి తుమ్మల బాబు పాల్గొని ప్రజా సమస్యలపై ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా తుమ్మల బాబుకు పలువురు మహిళలు హారతులు పట్టి పూలు జల్లి స్వాగతం పలకగా ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన అధ్యక్షుడు సరోజా, వాసు, జనసేన నాయకులు పిట్టా జానకిరమారావు, మంచెం సాయి, తుమ్మల ప్రసాద్, మడగల శ్యాం కుమార్, బిక్కిన రాజాశేఖర్, సఫీయుల్, కంచుమర్తి రాజన్న, వోబిలిశెట్టి గణేష్, పోలినాటి గౌతం అభిషేక్, చిటికెల నారాయణమూర్తి, వీర మహిళలు పెంకే వెంకటలక్ష్మి, మంగతాయారు తదితర నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, ఆంధ్రప్రదేశ్ ఆదేశానుసారం, శని, ఆదివారాలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసిల్దార్ జి. కనకరాజు తెలిపారు. మండలంలోని 58 పోలింగ్ కేంద్రాల వద్ద బూత్ లెవెల్ అధికారులు ఉదయం 10 గంటల నుండి ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఓటు నమోదు, తొలగింపు, సవరణ తదితర కార్యక్రమాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. ఓటర్లు తమ ఆధార్ డేటాను, ఓటర్ ఐడి కార్డుతో అనుసంధానం చేసుకొనుట కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. జనవరి 1 2024 సంవత్సరానికి, 18 నిండి, మండలానికి చెందిన ప్రతి పౌరుడు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అగ్ని ప్రమాద బాధితులకు పరామర్శ

విశాలాంధ్ర - గోకవరం: గోకవరం మండలం ఠాకూర్ పాలెం గ్రామానికి చెందిన వేలంపర్తి చిన్నయ్య దొర ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోయినందున ఆ కుటుంబాన్ని ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ సర్పంచి నాగేశ్వరరావు, ఎమ్మార్వో శ్రీనివాసరావు, వైసిపి నాయకులు పరామర్శించారు.

ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మండలంలోని సూర్యారావుపాలెం, గ్రామ రజకుల సంఘం ఆధ్వర్యంలో పునఃనిర్మిస్తున్న సంపత్ శ్రీ వినాయక స్వామి ఆలయ నిర్మాణానికి నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు శుక్రవారం కొబ్బరికాయ కొట్టి, శంకుస్థాపన చేశారు. పాత ఆలయం

శిథిలావస్థకు చేరుకోవడంతో పది లక్షల రూపాయల టీటీడీ గ్రాంట్ తో నూతన ఆలయ నిర్మాణానికి అంకురార్పణ చేసినట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి పెదపోలు వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ నందిగం భాస్కర రామయ్య, మండల జె సి ఎస్ ఇంచార్జ్ కఠారి సిద్దార్థ రాజు, గ్రామ నాయకులు వల్లేపల్లి రాజా,పిచ్చుకల రాఘవయ్య, నందిన శ్రీనివాస్, కమిటీ పెద్దలు దువ్వాపు పుల్లయ్య, నందమూరి నాగరాజు, అడప శ్రీరామమూర్తి, కంతేటి చిన్నయ్య, పొన్నాడ రాము, కార్యకర్తలు, గ్రామ ప్రజలు భక్తులు, సచివాలయ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనబాట పట్టిన జనసేన, టిడిపి

విశాలాంధ్ర - కరప : కరప గ్రామంలో జనసేన, తెలుగుదేశం పార్టీలు షణ్ముఖ వ్యూహంతో ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారా

యణ మూర్తి, జనసేన పార్టీ నాయకురాలు కాకినాడ మాజీ మేయర్ కవి కొండల సరోజ, మండల నాయకులు బండారు మురళి, భోగి రెడ్డి గంగాధర్, కొండబాబు, బుంగ సింహాద్రి, కాకర్ల బుజ్జిబాబు, పలివెల జానకి రామయ్య, కోటగిరి మహేంద్ర బాబు, జయేంద్ర బాబు, మహేష్, పంపన కన్నారావు, సుకుమార్, బొజ్జా భవాని, నక్క అంజి, యాళ్ల పండు, దేవు జమిందార్, వీరం రెడ్డి ముత్యాలరావు, పేపకాయల పవన్ కుమార్, చుండ్రు వెంకన్న రావు చౌదరి, గుల్లిపల్లి శ్రీనివాసరావు, మట్ట ప్రకాష్ గౌడ్, రెడ్డి వీర వెంకట సత్యనారాయణ, మల్లేశ్వరరావు, తదితర నాయకులు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేసారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రజలకు ఆమోదయోగ్యమైన మేనిఫెస్టోను తయారు చేసి ప్రజల్లోకి తీసుకు వెళుతున్నామని మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి తెలిపారు.

టీడీపీలోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-కొవ్వూరు : తెలుగుదేశం పార్టీలోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ లభించేదని నియోజకవర్గ ద్విసభ్యకమిటీ సభ్యులు జొన్నలగడ్డ చౌదరి, కంటమణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సూర పని చిన్ని

పేర్కొన్నారు. పట్నంలోని ఏడవ వార్డు పరిధిలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తెదేపా నాయకులు కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సూర్యదేవర రంజిత్, మద్దుల సత్యనారాయణ, దాయన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు వార్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

షిర్డీ సాయి విద్యార్థికి రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి

విశాలాంధ్ర - ఆలమూరు : హైదరాబాదుకు చెందిన మన సంస్కృతి సంస్థ వారు ఆంధ్రా తెలంగాణ రాష్టాలలో నిర్వహించిన తెలుగు, హిందీ ప్రతిభా పోటీ పరీక్షలలో ఆలమూరు మండలంలోని చెముదులంక గ్రామంలో శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్ పాఠశాలలో ఎనిమిదో

తరగతి చదువుతున్న విద్యార్థిని అడబాల ప్రణవి నాగదేవి తెలుగు విభాగంలో ఉభయ రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతిని సాధించింది. ఈ మేరకు హైదరాబాద్ తిలక్ రోడ్‌లో గల తెలంగాణా సారస్వత పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రవిణకు మేమెంటో సర్టిఫికెట్లను అందజేశారు. తెలుగు పట్ల ఆసక్తి కనబరచడంతో ఆ పాఠశాల చైర్మన్ ఉమారాణి, గ్రామ సర్పంచ్, వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్‌తో పాటు పలువురు అభినందించారు.

బాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - రాజానగరం : ప్రస్తుత పాలనలో రాష్ట్రం తిరోగమనంలోకి పోయిందని, రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలన్న తిరిగి అభివృద్ధిలోకి తీసుకు రావాలన్న చంద్రబాబుతోనే సాధ్యమని రాజానగరం

నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. మండలంలోని రఘునాథపురం గ్రామంలో ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టే మేనిఫెస్టో కార్యక్రమాలు ప్రజలకు శుక్రవారం వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ అభివృద్ధి జరగాలంటే రానున్న ఎన్నికల్లో టిడిపి గెలవాలని తద్వారా రాష్ట్రం అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. విజన్ ఉన్న టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి దొరకాలి అంటే టిడిపి అధికారం రావాలని తద్వారానే రాష్ట్ర ప్రజలకు భవిష్యత్ గ్యారంటీ అని అన్నారు. ప్రజలు ఓటు వేసే ముందు ఆలోచించి మీ పిల్లలు భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంగిశెట్టి చంటి బాబు, కందులు బాబు రాయుడు, వంక మల్లి బాబు, బుడ్డిగ అప్పారావు, బచ్చు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. నేలనంటిన వరిచేలు

విశాలాంధ్ర-కొవ్వూరు : కొవ్వూరులో గత రెండు రోజులుగా మధ్యాహ్నం సమయంలో అకాల భారీ వర్షం పడుతున్నది. దీంతోపాటు వీచిన ఈదు రుగాలులకు చేతికొచ్చిన పంట నేలవాలింది. అక్కడక్కడా పాలుపోసుకున్న పంట నేలనంటింది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దొమ్మేరులో నష్టం ఎక్కువగా ఉన్నట్టు సమాచారం.మరో

పది రోజుల్లో పంట కోతకొచ్చే సమయంలో గత రెండు రోజులుగా కురిసిన వర్షంతో దొమ్మేరు పరిసర ప్రాం తాల్లో చాలా వరకు పంట నేల వాలింది. నేలవాలిన పంటను మిషన్‌తో కోత కోయడానికి రైతుకు అదనంగా రూ. 5 నుంచి 6 వేలు వరకు ఖర్చవుతుందని వాపోతున్నారు. దీనికి తోడు దిగుబడి తగ్గి పంట నష్టం వాటిల్లుతుందని ఆందోళన చెందుతున్నారు.మరి కొన్నిచోట్ల కళ్ళాల్లో ఆరబెట్టిన ధాన్యం కూడా తడిచిపోయింది. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతు కె.వి.కె రంగారావు డిమాండ్ చేశా రు.దీనిపై కొవ్వూరు వ్యవసాయాధికారి ఎ.గంగాధర్ మాట్లాడుతూ సుమారు 30 ఎకరాల్లో పంట నేలవాలినట్టు సమాచారం ఉందని తెలిపారు. రైతులు మా త్రం వంద ఎకరాల్లో నష్టం వాటిల్లినట్టు చెబుతున్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అందరికీ న్యాయం

కేంద్ర మాజీ మంత్రి పళ్ళంరాజు

విశాలాంధ్ర - కాకినాడ : కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని రాష్ట్రంలో అందరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కేంద్ర మాజీ మంత్రి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు ఎంఎం పళ్ళంరాజు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమన్వయ

సమావేశం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిలుకోటి పాండురంగరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన హాజరైన పళ్ళంరాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ద్వారా లభించిన ఓటుహక్కు సద్వినియోగం చేసుకుని మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. ఎన్నుకున్న వ్యక్తి సిద్ధాంతపరంగా కట్టుబడి ఉన్నారా లేదా గమనించాలని అన్నారు. కాంగ్రెస్ పాలనా కాలంలో కేవలం సంక్షేమం మాత్రమే కాకుండా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిందన్నారు. ప్రజల మనోభావాలకు బీజేపీ విలువ ఇవ్వడం లేదని, అన్ని వ్యవస్థలను పూర్తిగా దుర్వినియోగం చేస్తుందని బిజెపిపై పల్లంరాజు మండిపడ్డారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆకుల లలిత ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఆకుల వెంకటరమణ, నగర అధ్యక్షుడు దాట్ల గాంధీ రాజు, ఎంపీటీసీ ఇంటి వీరభద్రరావు, పెద్దాడ సుబ్బారాయుడు నాయకులు మల్లిపూడి శ్రీరామమూర్తి, కోలా ప్రసాద్ వర్మ, తుమ్మల దొరబాబు, తుమ్మలపల్లి వాసు, ఎం అనూష, దవులూరి ధనకోటి, బండారు జయ ప్రకాష్ పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ఫుల్... అభ్యర్థులు నిల్

ప్రచార లోపమే కారణం

విశాలాంధ్ర - రాజానగరం : గ్రామీణ ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, అర్ధాంతరంగా చదువు మానేసిన యువకులకు అవగాహన కల్పించేందుకు ఐటీసీ మరియు ప్రథమ్ సంస్థ ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయా సంస్థల అధికారులు ఫుల్‌గా హాజరుకాగా అభ్యర్థులు మాత్రం అరకొరగా హాజరయ్యారు. మండల

కేంద్రమైన రాజానగరంలోని పంచాయితీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన అవగాహన సదస్సుకు ప్రచార లోపం కారణంగా అటు చదువు మానేసిన విద్యార్థులు, మరోవైపు నిరుద్యోగులు హాజరు కాలేదని పలువురు పేర్కొన్నారు.దీంతో సదస్సుకు వచ్చిన ఆ నలుగురు తోనే సభ నిర్వహించారు. యువత ఉపాధి కోసం ఐటీసీ మరియు ప్రథమ్ సంయుక్తంగా,ప్రభుత్వాలు నేతృత్వం లో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సదస్సులో హెల్త్ కేర్, ఆటోమోటివ్,ఎలక్ట్రీషియన్,హాస్పిటాలిటీ,మల్టీ ఫంక్షనల్ ఆఫీస్ అసోసియేట్ ,వెల్డింగ్ రంగాల్లో రెండు నెలలు పాటు శిక్షణ అందించి తర్ఫీదు పొందిన అభ్యర్థులకు ఆయా రంగాల్లో ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వస్తుంటే,ఇక్కడ మాత్రం అధికారులు అలసత్వంతో అభ్యర్థుల ఆశలపై నీరు చల్లుతున్నట్లుఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పంచాయతీ సెక్రటరీ ప్రసాద్ బాబు మాట్లాడుతూ గ్రామంలో టంకు వేయడంతో పాటు గ్రామ వలంటీర్లతో ఇంటింటికీ ప్రచారం చేశామని తెలిపారు. ఈ సమావేశంలో ఆయా సంస్థల మెంటర్లు రాజకుమార్, స్వాతి,సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

ఐశ్వర్య బియ్యంతో ఆరోగ్యం

విశాలాంధ్ర - రాజానగరం : ఐశ్వర్య బియ్యం తింటే ఆరోగ్యం మీ వెంటే ఉంటుందని శ్రీ ఐశ్వర్య ఫుడ్స్ ఇండస్ట్రీ బ్రాండ్ అంబాసిడర్,ప్రముఖ సినీ యాంకర్ సుమ కనకాల అన్నారు. మండలంలోని రాజానగరం సమీపంలో నూతనంగా శుక్రవారం ప్రారంభమైన శ్రీ ఐశ్వర్య ఫుడ్స్ ఇండస్ట్రీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుమ

మాట్లాడుతూ గతంలో వివిధ సంస్థలకు అంబాసిడర్ గా ప్రచారం చేసే ముందు తాను ఆయా సంస్థల వస్తువులు,సరుకులు కోసం పూర్తిగా తెలుసుకొని ప్రజలకు చెప్పేదానిని అని అయితే ఇక్కడ అందుకు బిన్నంగా ప్రజలే తనకు చెప్పారని అందుకే ఐశ్వర్య బియ్యం సంస్థకు అంబాసిడర్ గా ఉండడం జరిగిందన్నారు.సంస్థ చైర్మన్ జొన్నడ శ్రీధర్ మాట్లాడుతూ డయాబెటిక్ రహిత సమాజం నిర్మాణమే తమ సంస్థ లక్ష్యమని చెప్పారు.తన కుటుంబంలో జరిగిన యదార్థ సంఘటనలను వివరించారు.తమ సంస్థల ఆధ్వర్యంలో వివిధ వ్యాపారాలు ఉన్నాయనీ,అయితే అన్నం పరబ్రహ్మ స్వరూపం కాబట్టి కేవలం సామాజిక బాధ్యత తోనే దప్పుడు బియ్యం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

'వికాస' కార్యాలయంలో సోమవారం జాబ్‌మేళ

విశాలాంధ్ర - కాకినాడ : "వికాస" కార్యాలయంలో ఈ నెల 06వ తేదీ సోమవారం "జాబ్మేళా" నిర్వహిస్తున్నారు. ఈ జాబేళాలో భావిక్రియేషన్స్ కంపెనీలో గ్రాఫిక్ డిజైనర్, వెబ్ డెవలపర్, ఫ్రంట్ ఆఫీస్ అసిస్టెంట్, సోషల్ మిడియా, మార్కెటింగ్ ఫీల్డ్ స్టాఫ్, ఇంటర్న్షిప్, ఎస్ఇఒ, కాంటెంట్ రైటర్స్ టెక్ మహీంద్రా కంపెనీలో బిపిఒ, ఇజిఒ డీల్స్ కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, డెక్కన్ కెమికల్స్ కంపెనీలో ట్రైనీ(ప్రొడక్షన్), సోలారా యాక్టివ్ ఫార్మాసైన్సెస్లో ప్రొడక్షన్ టెక్నిషియన్, రిలయన్స్ రిటైల్లో పికింగ్ & ప్యాకింగ్, శ్రీకాళహస్తి పైప్స్ లి, ఇండో ఎంఎం కంపెనీల్లో టెక్నిషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. పై ఉద్యోగాలకు ఎస్ఎస్సి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమో & ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన 30 సం.లోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.12,000 నుండి రూ. 20,000 వరకు జీతం + ఇన్సెంటివ్స్, భోజనం, వసతి & రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 06వ తేదీ సోమవారం "వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ" వద్ద ఉదయం 9 గం.లకు సర్టిఫికెట్స్ జెరాక్స్తో హాజరుకావలెను. మరిన్ని వివరాలకు సెల్: 7799376333 సంప్రదించవలెను.

సత్యదీక్షా భక్తులకు దీక్షా వస్త్రములు అందజేత

విశాలాంధ్ర - కిర్లంపూడి : అన్నవరం శ్రీవీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం. ఈవో చంద్రశేఖర్ ఆజాద్, దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్, పాలక మండల సభ్యులు ఆదేశాల మేరకు బూరుగుపూడి గ్రామంలో సత్యదీక్ష తీసుకునే భక్తులకు దీక్షా వస్త్రములు, మాలాధారణం, స్వామివారి ఫోటోతో పాటు పూజా పుస్తకం భక్తులకి అందజేశామని సత్య దీక్షా ప్రచారకర్త కృష్ణబాబు తెలిపారు. గ్రామ గ్రామాన తిరిగి. భక్తులకు సత్యదీక్ష గురించి వివరించి జీవితంలో ఒక్కసారైనా స్వామి వారి మాల ధరించండి అని భక్తులకి ప్రచారం ద్వారా సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు తెలియజేశారు. దీక్ష నియమాలు 27 రోజులు. 07.11.23 నుండి సత్యదీక్షల ధరించాలని 18 రోజుల దీక్ష కూడా ఉన్నాయని కృష్ణ బాబు తెలిపారు. సత్యదీక్ష ధరించడం వల్ల బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు, త్రిమూర్తులు పూజ చేసిన ఫలితం దక్కుతాదని పవిత్రమైన కార్తీకమాసంలో స్వామి వారి గిరిప్రదక్షిణ తెప్పోత్సవం చూసే భాగ్యం కలుగుతాదని కృష్ణబాబు భక్తులకు తెలియజేశారు. సత్యదీక్ష ధరిస్తే స్వామివారి కృప మనకి ఎల్లప్పుడూ ఉంటుందని సత్యదీక్ష విలువని భక్తులకు వివరించరు. సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు భక్తులకు తెలియజేశారు. గెద్దనాపల్లి, తిరుమాలి పెద్దనాపల్లి, మలిసాల, జగ్గంపేట, కత్తిపూడి గ్రామాల భక్తులకు దీక్షా వస్త్రములు అందజేశారు.